ఎర్లీబర్డ్‌కు స్పందన

చాదర్‌ఘాట్: మలక్‌పేట సర్కిల్–6లో ఏప్రిల్ ఒకటవ తేదీ నుంచి ఆదివారం వరకు రూ. 12 లక్షలు ఆస్తి పన్ను వసూలైనట్లు డీసీ జయంత్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఎర్లీబర్డ్‌కు విశేష స్పందన వస్తోందని ఈ నెల ఆఖరి వరకు దాదాపు రూ. 35 లక్షలు ఆస్తిపన్ను వసూలు చేస్తామన్నారు. ప్రజలు రాయితీలను ఉపయోగించుకొని ఆస్తిపన్ను చెల్లించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మేనేజర్ షాబుద్దీన్, బిల్ కలెక్టర్లు, ట్యాక్స్ ఇన్‌స్పెక్టర్లు పాల్గొన్నారు.

నారాయణ సంస్థాన్ సేవలు అభినందనీయం


స్పీకర్ గడ్డం ప్రసాద్‌కుమార్‌కు జ్ఞాపిక అందజేసిన ట్రస్ట్ ప్రతినిధులు

సైదాబాద్: నిరుపేద దివ్యాంగులకు నారాయణ సేవా సంస్థాన్ అందిస్తున్న సేవలు అభినందనీయమని తెలంగాణ అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్‌కుమార్ అన్నారు. మినర్వా ఫంక్షన్‌హాల్‌లో నారాయణ సేవా సంస్థాన్ ఆధ్వర్యంలో ఉచిత ఆపరేషన్‌ల కోసం ఎంపిక, దివ్యాంగులకు అందజేసే ఆర్టిఫిషియల్ ఉపకరణాల కోసం కొలతల శిబిరాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న స్పీకర్ మాట్లాడుతూ.. పుట్టుకతో దివ్యాంగులు, అనారోగ్య కారణాలు, ప్రమాదాలతో దివ్యాంగులుగా మారిన వారిని ఈ శిబిరంలో చూస్తుంటే తన మనసు ఎంతగానో కలచివేసిందన్నారు. ఈ శిబిరంలో 1200 మంది దివ్యాంగులు తమ వివరాలు నమోదు చేసుకున్నారని, వారికి రెండు నెలల్లో నాణ్యతతో కూడిన మాడ్యులర్ కృత్రిమ అవయవాలను అందిస్తామని నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో సంస్థాన్ డైరెక్టర్ వందన అగర్వాల్, దేవేంద్ర చౌబీసా, ట్రస్టీ ప్రభాకర్, భగవాన్ ప్రసాద్‌గౌడ్, హరిప్రసాద్ పాల్గొన్నారు.

ఓపెన్ జిమ్‌లను సద్వినియోగం చేసుకోవాలి


ఓపెన్ జిమ్‌ను ప్రారంభిస్తున్న పవన్‌కుమార్

నాగోలు: ఓపెన్ జిమ్‌లను సద్వినియోగం చేసుకోవాలని కొత్తపేట డివిజన్ కార్పొరేటర్ నాయికోటి పవన్‌కుమార్ సూచించారు. స్నేహపురి కాలనీ పార్కులో ఏర్పాటు చేసిన ఓపెన్ జిమ్‌ను ఆదివారం ఆయన ప్రారంభించి మాట్లాడారు. కాలనీల్లో ప్రజలు వ్యాయామం కోసం దూరంగా ఉండే కాలనీలు, మైదానాలకు వెళ్లాల్సిన అవసరం లేకుండా కాలనీల్లోనే జిమ్స్ ఏర్పాటు చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో సురేందర్‌రెడ్డి, లక్ష్మీకాంతారావు, రామారావు, కళ్యాణి, రాజ్యలక్ష్మి, బాబ్జీ, రాంచంద్రారెడ్డి, జనార్ధన్‌రెడ్డి, సుధాకర్‌రెడ్డి, సరిత పాల్గొన్నారు.

బియ్యం పంపిణీ



బియ్యం పంపిణీ చేస్తున్న రాము

మన్సూరాబాద్: దేశంలో టెక్నాలజీ పెరుగుతున్నా పేదల ఆకలిని తీర్చలేకపోవడం అత్యంత బాధాకరమని రైస్ ఎటీఎం నిర్వాహకుడు, సామాజిక కార్యకర్త దోసపాటి రాము ఆవేదన వ్యక్తం చేశారు. నాగోలు డివిజన్ పరిధి రాక్‌హిల్స్‌కాలనీలోని రైస్ ఎటీఎం వద్ద ఆదివారం ఆయన పేదలకు ఉచితంగా బియ్యం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా రాము మాట్లాడుతూ.. అర్హులైన పేదలకు గుర్తించి కొత్త రేషన్ కార్డులు అందజేసి బియ్యాన్ని పంపిణీ చేయాలన్నారు. టెక్నాలజీని ఉపయోగించి అర్హులైన పేదలను గుర్తించడంలో పాలకులు అశ్రద్ధ వహిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు.

యువతి అదృశ్యం


నిహారిక

నాగోలు: ఇంట్లో నుండి బయటకు వెళ్లిన ఓ యువతి అదృశ్యమైన ఘటన నాగోలు పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. పోలీసుల వివరాల ప్రకారం..బండ్లగూడ ఇందు అరణ్య అపార్ట్‌మెంట్‌లో నివాసముండే సంకేపల్లి నిహారిక(28) ప్రైవేట్ ఉద్యోగం చేస్తుంది. ఈ నెల5న ఇంట్లో ఎవరికి చెప్పకుండా బయటకు వెళ్లి రాత్రైనా రాలేదు. కుటుంబ సభ్యులు ఫోన్ చేయగా స్విచ్ఛాఫ్ వచ్చింది. స్నేహితులు, బంధువులతో ఆరా తీసినా ఫలితం లేకపోవడంతో ఆదివారం తండ్రి పోలీసులకు ఫిర్యాదు చేశారు.


స్వామివారి కల్యాణానికి పట్టు వస్త్రాలు, తలంబ్రాలు తీసుకొస్తున్న ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి దంపతులు


స్వామివారి కల్యాణానికి హాజరైన కార్పొరేటర్ వంగ మధుసూదన్‌రెడ్డి


మన్సూరాబాద్ హనుమాన్ ఆలయంలో కల్యాణ మహోత్సవానికి హాజరైన సామ రంగారెడ్డి


నాగలింగేశ్వర ఆలయంలో కల్యాణానికి హాజరైన జక్కిడి ప్రభాకర్‌రెడ్డి

జగదభిరాముడి కల్యాణం జగమంతా ఆనందం


అష్టలక్ష్మీ దేవాలయంలో..

ఎల్‌బీనగర్, మలక్‌పేట నియోజకవర్గాల్లో ఆదివారం శ్రీరామనవమి వేడుకలు ఘనంగా జరుపుకున్నారు. ఆయా ప్రాంతాల్లోని ఆలయాలు భక్తులతో కిక్కిరిశాయి. తెల్లవారుజాము నుంచే భక్తులు సాంప్రదాయ దుస్తులు ధరించి స్వామివారికి ప్రత్యేక పూజలు చేసి సీతారాముల కల్యాణాన్ని భక్తిశ్రద్ధలతో వీక్షించారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ఆయా ఆలయాల నిర్వాహకులు తగు ఏర్పాటు చేశారు. జైశ్రీరామ్ నినాదాలతో ఆలయాల పరిసరాలు మార్మోగాయి.

– ఎల్‌బీనగర్, మలక్‌పేట జోన్ల బృందం


సీతారాముల కల్యాణోత్సవంలో పాల్గొన్న భక్తులు


సీతారామ కల్యాణానికి హాజరైన కార్పొరేటర్ బద్దం ప్రేమ్ మహేశ్వర్‌రెడ్డి


చైతన్యపురి సాయిరాం నగర్ కాలనీలో స్వామివారి కల్యాణానికి హాజరైన భక్తులు


అల్కాపురిలో నిర్వహించిన శ్రీరామనవమి వేడుకల్లో పాల్గొన్న దేప సురేఖ భాస్కర్‌రెడ్డి


గ్రీన్‌హిల్స్ కాలనీలో నిర్వహించిన వేడుకలో పాల్గొన్న మురుకుంట్ల అరవింద్ శర్మ


ఉప్పరిగూడ రామాలయంలో పట్టువస్త్రాలు సమర్పించిన సౌత్ఈస్టు డీసీపీ సుభాష్ పాటిల్


ముత్యాల తలంబ్రాలను తీసుకొస్తున్న కార్పొరేటర్ కొప్పుల నర్సింహ్మారెడ్డి దంపతులు


బండ్లగూడ రామానంద కాలనీలో నిర్వహించి సీతారాముల కల్యాణంలో పాల్గొన్న ఎల్‌బీనగర్ ఏసీపీ కృష్ణయ్యగౌడ్


కల్యాణ వేడుకల్లో పాల్గొన్న త్రిదండి రామచంద్ర రామానుజ జీయర్ స్వామి


నాగోల్ భాగ్యఎన్‌క్లేవ్ అపార్ట్‌మెంట్‌లో..


దిల్‌సుఖ్‌నగర్ మారుతి మందిర్‌లో..


సలీంనగర్ సాయిబాబా ఆలయంలో..


విజయసింహారెడ్డి, షేక్ అక్తర్‌ను సన్మానిస్తున్న కమిటీ సభ్యులు


కల్యాణంలో పాల్గొన్న మధుయాష్కీగౌడ్‌తో నల్లా రఘుమారెడ్డి


ఎల్‌బీనగర్ ప్రసన్నాంజనేయ స్వామి ఆలయంలో..


సాయిరాంనగర్ కాలనీలో..


కల్యాణ మహోత్సవంలో కార్పొరేటర్ పవన్‌కుమార్

ఘనంగా బీజేపీ ఆవిర్భావ దినోత్సవం


జెండా ఎగరవేస్తున్న ప్రవీణ్‌యాదవ్


పార్టీ జెండాను ఎగరవేస్తున్న కార్పొరేటర్ ప్రేమ్‌మహేశ్వర్‌రెడ్డి


జెండాను ఆవిష్కరిస్తున్న నర్సింహారెడ్డి

మలక్‌పేట: మూసారంబాగ్, అక్బర్‌బాగ్, దిల్‌సుఖ్‌నగర్ ప్రాంతాల్లో ఆదివారం బీజేపీ ఆవిర్భావ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఎస్‌బీఐ ఆఫీసర్స్ కాలనీ జంక్షన్‌లో కార్పొరేటర్ భాగ్యలక్ష్మి మధుసూదన్‌రెడ్డి, ఎస్‌బీహెచ్‌కాలనీలో బీజేపీ లీగల్ సెల్ భాగ్యనగర్ జిల్లా కన్వీనర్ ఆవుల ప్రవీణ్‌యాదవ్ పార్టీ జెండాను ఎగురవేశారు. ఈ కార్యక్రమంలో సురేందర్‌రెడ్డి, దేవేందర్, యాదగిరిరెడ్డి, మడిగల లక్ష్మారెడ్డి, రమేష్‌రెడ్డి, సురేందర్, కొప్పుల దినేష్, లక్ష్మణ్, గణేష్ పాల్గొన్నారు.

చంద్రపురికాలనీలో..

మన్సూరాబాద్: చంద్రపురికాలనీలోని బీజేపీ కార్యాలయంలో బీజేపీ రంగారెడ్డి అర్బన్‌జిల్లా మాజీ అధ్యక్షుడు సామ రంగారెడ్డి పార్టీ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రధాని నరేంద్రమోదీ నాయకత్వంలో బీజేపీ బలోపేతంగా తయారయ్యిందని, రాబోయే ఎన్నికల్లో తెలంగాణలో అధికారంలోకి రావటం ఖాయమన్నారు.మన్సూరాబాద్ కార్పొరేటర్ కొప్పుల నర్సింహారెడ్డి డివిజన్ పరిధిలోని పలు కూడళ్ల వద్ద పార్టీ జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో రవీందర్‌గౌడ్, శ్రీనివాస్, విద్యాసాగర్, చంద్రశేఖర్, వాసుచౌదరీ, రాజేష్‌చౌదరీ, విజయ్, క్రాంతి, భగీరథ పాల్గొన్నారు.

గడ్డిఅన్నారంలో..

చైతన్యపురి: గడ్డిఅన్నారం డివిజన్ బీజేపీ అధ్యక్షుడు దాసరి జయప్రకాష్ ఆధ్వర్యంలో నేతాజీనగర్, శ్రీకోదండరాంనగర్, కమలానగర్ పీఅండ్‌టీ కాలనీ, వీవీనగర్ కాలనీల్లో జరిగిన కార్యక్రమంలో కార్పొరేటర్ రంగా నర్సింహగుప్తా పాల్గొని పార్టీ జెండాను ఆవిష్కరించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో సత్యనారాయణరెడ్డి, ఆనంద్‌కుమార్, ఓంకార్, వెంకటేశ్‌చారి, నగేష్ నాయక్, లక్ష్మీప్రసాద్, శ్రీధర్‌రెడ్డి, శ్రవణ్‌గౌడ్, సందీప్, షేక్ ఉమర్, భీష్మాచారి పాల్గొన్నారు.

నాగోలులో..

నాగోలు: నాగోల్ డివిజన్ అధ్యక్షుడు పంగా శ్రీకాంత్ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో కార్పొరేటర్ చింతల అరుణ సురేందర్ యాదవ్ పాల్గొని బీజేపీ జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో సంజీవరెడ్డి, కేశిరెడ్డి పద్మ రెడ్డి, శివశంకర్,రాజాచారి, సరస్వతి, విజయ్ శంకర్, వినోద్ యాదవ్, కృష్ణారెడ్డి, రాజేష్ సందీప్ పాల్గొన్నారు.

కూరగాయల ధరలు

దిల్‌సుఖ్‌నగర్: సరూర్‌నగర్/వనస్థలిపురం రైతు బజార్లలో కూరగాయల ధరల వివరాలు టమాటా రూ.13, వంకాయ రూ.18, బెండ రూ.35, పచ్చిమిర్చి రూ.45, కాకరకాయ రూ.35, బీరకాయ రూ.35, కాలిఫ్లవర్ రూ.18, క్యాబేజీ రూ.08, క్యారెట్ రూ.19, దొండ రూ.23, ఆలుగడ్డ రూ.24, ఉల్లిగడ్డ రూ.24, గోకరకాయ రూ.35, దోసకాయ రూ.18, సొరకాయ రూ.09, పొట్లకాయ రూ.18, అరటికాయ రూ.10, చిక్కుడుకాయ రూ.55, చామగడ్డ రూ.37, మునగ రూ.23, కందగడ్డ రూ.75, బీట్‌రూట్ రూ.15, కీర రూ.23, బీన్స్ రూ.55, క్యాప్సికమ్ రూ.43. ఈ ధరలు సోమవారం ఉదయం 9 గంటల వరకు వర్తిస్తాయి.

విద్యార్థులను ఆసక్తి ఉన్న రంగాల్లో ప్రోత్సహించాలి


చంపాపేట: విద్యార్థులు ఉన్నత లక్ష్యాన్ని ఎంచుకుని ఏకాగ్రతతో చదివితే సాధించలేనిది ఏదీ లేదని విశ్రాంత రాష్ట్ర ప్రిన్సిపల్ సెక్రటరీ జగదీశ్వర్ అన్నారు. కర్మన్‌ఘాట్ శ్రీసరస్వతీ ఉన్నత పాఠశాల 32వ వార్షికోత్సవ వేడుకకు ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాజీ ఎమ్మెల్సీ పాతూరి సుధాకర్‌రెడ్డి, స్థానిక కార్పొరేటర్ వంగ మధుసూదన్‌రెడ్డి, విద్యావేత్త కొమ్మినేని వికాస్, పాఠశాల మేనేజింగ్ డైరెక్టర్ లెక్కల కృష్ణారెడ్డి, డైరెక్టర్ సుధీర్‌రెడ్డితో కలిసి జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమం ప్రారంభించారు. ఈ సందర్భంగా జగదీశ్వర్ మాట్లాడుతూ.. తల్లిదండ్రులు తమ పిల్లలను ఇతర విద్యార్థులతో పోలిస్తే వారిలో ఆత్మనూన్యతా భావం చోటు చేసుకుని చదువుపై ఆసక్తిని కోల్పోతారన్నారు. పిల్లలకు ఆసక్తి ఉన్న రంగాలో ప్రోత్సహిస్తే భవిష్యత్‌లో అద్భుతాలు సృష్టిస్తారన్నారు. 2021–2024 వరకు పాఠశాలలో విద్యనభ్యసిస్తూ పదిలో మెరిట్ మార్కులు సాధించిన విద్యార్థులకు ఆయన జ్ఞాపికలు అందజేశారు. ఈ కార్యక్రమంలో కరస్పాండెంట్ లలితారెడ్డి, ఉపాధ్యాయులు శ్రీనివాస్, నర్సింహా, శివప్రసాద్, వినయ్,మహేష్ పాల్గొన్నారు.


జ్యోతి ప్రజ్వలన చేస్తున్న జగదీశ్వర్, సుధాకర్‌రెడ్డి, కృష్ణారెడ్డి

ఉత్సాహంగా గ్రాడ్యుయేషన్ డే

సైదాబాద్: కిండర్ గార్డెన్ విద్యాభ్యాస సమయంలో చిన్నారులు ఉత్సాహంగా మెలుగుతారని శ్రీత్రివేణి ఉన్నత పాఠశాల కరస్పాండెంట్ కె.గోవర్ధన్‌రెడ్డి అన్నారు. శనివారం చంపాపేటలోని పాఠశాల ప్రాంగణంలో యూకేజీ పూర్తి చేసిన చిన్నారులు సాంప్రదాయ నల్లని గౌను, టోపీలతో సందడి చేశారు. కరస్పాండెంట్ గోవర్ధన్‌రెడ్డి చిన్నారులకు పట్టాలు, పలు అంశాల్లో నిర్వహించిన పోటీల్లోని విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆక్స్‌ఫర్డ్ అడ్వాంటేజ్ అకాడమిక్ ఎక్స్‌పర్ట్ రవీందర్, టీచర్ కౌన్సిలర్ అంజుం ఫిర్దౌస్ పాల్గొన్నారు.


చిన్నారులకు పట్టాలు అందజేసిన గోవర్ధన్‌రెడ్డి



అలరించిన గయోపాఖ్యానం నాటకం



వనస్థలిపురం: కళాభారతి (సాహితి, సాంస్కృతిక సేవా సంస్థ) ఆధ్వర్యంలో శనివారం రాత్రి వనస్థలిపురం శారదానగర్‌లో శ్రీ పంచముఖ ఆంజనేయస్వామి దేవాలయ ప్రాంగణంలో ప్రదర్శించిన గయోపాఖ్యానం నాటకంలోని శ్రీకృష్ణార్జున సంవాదం ఘట్టం ప్రేక్షకులను అలరించింది. శ్రీకృష్ణుడిగా కొప్పోలు జగన్నాథరావు, అర్జునుడిగా తంగిరాల అరుణకుమార్ తమ గాన అభినయంతో ఆకట్టుకున్నారు. అనంతరం దేవాలయ కమిటీ ఆధ్వర్యంలో కళాకారులను సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షుడు యజ్ఞభగవాన్, కార్యదర్శి సుబ్బారావు, కాలనీ సంక్షేమ సంఘం కార్యదర్శి కే.ఎల్.నరసింహారావు, సీనియర్ ఫోరం అధ్యక్షులు హనుమంతరావు, కార్యదర్శి హరిప్రసాదరావు పాల్గొన్నారు.

సాక్షి
మీరు వివాహ, జన్మదిన, పదవీ విరమణ శుభాకాంక్షలు, శ్రద్ధాంజలి, వర్ధంతి, జయంతి, వ్యాపార, ఉద్యోగ ప్రకటనలు, నోటీసులు, బహిరంగ ప్రకటనలు మొదలగు అన్ని రకాల ప్రకటనలు సాక్షి దినపత్రిక కొరకు సంప్రదించండి.
9666021515
9912220363
9912220365